కర్నూలు । నంద్యాల
వార్త
13 డిసెంబర్ , 2023 బుధవారం పేజీలు 4

# ముస్లింలు బాగుపడాలంటే.. తెలుగుదేశం ప్రభుత్వం రావాలి



**కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 12, ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ముస్లింలకు ఎంతో మేలు జరుగుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. ఈసందర్భంగా మౌర్యాఇన్ పరిణయ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రకటించారు. నగర అధ్యక్షులుగా అబ్దుల్ హమీద్, ఉపాధ్య క్షులుగా జుబేర్, అలీఖాన్, అబ్దుల్ రజాక్, షేక్ ఇమ్రాన్, సలీమ్, మహమ్మద్ ముస్తాఫా ఖాన్, ప్రధాన కార్యదర్శిగా మొహబూబ్ బాషాలతో కలిపి మొత్తం 20 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. ఈసందర ్భంగా నియామక పత్రాలు అందజే శారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వీధుల్లోకెళ్లి మహిళలు యువతలో చైతన్యం తీసుకురావాలన్నారు. అందరం కష్టపడితే ఫలితం ఉంటుంద న్నారు. టిడిపి వస్తే ఉద్యోగాలు వస్తాయి, అందరికి పని దొరుకుతుందన్నారు. హిందూ ముస్లీం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా మంచిచేసే నాయకుడు ఏవరో ప్రజలకు వివరించాలని కమిటీ సభ్యులకు భరత్ సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు టీజి భరత్‌ను గజమాలతో సత్కరించారు. నగర అధ్యక్షులు నాగరాజుయాదవ్, ప్రధాన కార్యదర్శి జహీం గీర్ బాషా, సీనియర్ నేతలు మన్సూర్ అలీఖాన్, అబ్బాస్, మొహబూబ్‌ఖాన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరంలో.. కార్తీకమాస ముగింపు పూజలు



**కొత్తపల్లి, డిసెంబర్12,ప్రభాతవార్త :** సప్తనదుల సంగమేశ్వరంలో ఆలయ పురో హితులు తెలకపల్లి రఘురామశర్మ మంగళ వారం కార్తీకమాస ముగింపు పూజలు వైభవంగా నిర్వహించారు. దేవతామూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సప్తనది జలాలకు కార్తీకమాస ముగింపు కార్తీక మాస అమావాస్య సాయం సంధ్యాహారతి ఇస్తూ కార్తీకమాస ముగింపు పూజలు నిర్వహించారు. కార్తీకమాసం చివరి రోజు కావాడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సంగమేశ్వరున్ని దర్శించుకున్నారు.



# ప్యాపిలిలో చరిత్ర తిరగరాసిన.. బుగ్గన..!

- అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఆర్థికశాఖ మంత్రి
- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**డోన్ నియోజకవర్గంలో మారుమూల మండలంగా గుర్తింపు పోందిన అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిన ప్యాపిలి మండలంలోని కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేసి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చరిత్ర సృష్టిస్తున్నారు. మండల కేంద్రమైన ప్యాపిలి పట్టణంలోని మంగళవారం మంత్రి బుగ్గన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. పది కోట్ల రూపాయలతో డోన్ జాతీయ రహదారి నుండి గుత్తి జాతీయ రహదారి మలుపు వరకు రెండులైన్ల రోడ్డును నిర్మించి చరిత్ర సృష్టించామని స్పష్టం చేశారు.**

**ప్యాపిలి డిసెంబరు12 ప్రభాతవార్త:** కులమతాలకు అతీతంగా 30లక్షల రూపాయల నిధులతో షాదీఖానాకు మరమ్మత్తులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చామని గుర్తుచేశారు. ప్రజలకు కనిపించే విధంగా కోట్లాదిరూపాయల నిధులను వ్యయం చేసి అభివృద్ధి పనులు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత పాలకులు మాదిరిగా అభివృద్ధిని మాటలకే పరిమితం చేయకుండ కంటికి కనిపించే విధంగా అభివృద్ధి పనులను చేసి చూపించామని తెలిపారు. రానున్న ఎన్నికలలో ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రజల కోసం పని చేసే వారికే పట్టం కట్టాలని కోరారు. అత్యధిక మెజారిటితో రోడ్డును ప్రారంభించిన ఆర్థికశాఖ మంత్రి బుగ్గన పాదయాత్ర చేస్తూ సాయిబాబా గుడికి వెళ్ళి సాయిబాబాను దర్శించుకుని పరిసరాలను పరిశీలించారు. అదే విధంగా కొత్తబస్టాండులో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను, సౌకర్యాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి దిలీప్‌చక్రవర్తి, ఏపిఐఐసి డైరెక్టరు బోరెడ్డి పుల్లారెడ్డి, శ్రీరాములు, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, వ్యవసాయ మండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, సోసైటి చైర్మన్ బోరెడ్డిరాము, మండల సచివాలయాల కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, బోరెడ్డి రఘునాథ్‌రెడ్డి, బోరెడ్డి క్రిష్ణారెడ్డి, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్పిడివో ఫజిల్ రహిమాన్, తాహసిల్దార్ చంద్రశేఖర్ వర్మ తదితరులు పాల్గోన్నారు.



# ఆటాడించండి

- కలెక్టర్ డా.సృజన

: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష..



**కర్నూలు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవో లను ఆదేశించారు. మంగళవారం ఉదయం అసైన్మెంట్ భూములు, ఎన్నికలు, హౌసింగ్, ఆడుదాం ఆంధ్ర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు , తహశీల్దార్లు, ఎంపిడిఓ లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో కబడ్డీ, కోకో, క్రికెట్, వాలీ బాల్, బ్యాడ్మింటన్ ఆటలు ఖచ్చితంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రీడలకు సంబంధించిన ప్లేయర్స్ రిజిస్టర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు.. నియోజవర్గానికి, మండలానికి, సచివాలయానికి మెటీరియల్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని, కిట్లు అందినట్లుగా అక్నాలెడ్జ్మెంట్ లను ఆన్లైన్లో వెంటనే అప్లోడ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈఓ ని కలెక్టర్ ఆదేశించారు. నందవరం, చిప్పగిరి, దేవన కొండ, మంత్రాలయం, కౌతాళం ,కల్లూరు, సి.బెలగల్, హాలహార్వీ, ఆదోని రూరల్, గొనెగండ్ల, వెల్దుర్తి, కృష్ణగిరి, కోడుమూరు, ఆస్పరి, హోలగుంద, పెద్దకడు బూరు, కోసిగి, గూడూరు, ఎమ్మిగనూరు, ఆదోని అర్బన్, మద్దికేర, ఓర్వకల్లు, ఆలూరు, తుగ్గలి మండ లాలు క్రీడాకారుల రిజిస్ట్రేషన్ లో వెనుకబడి ఉన్నా రని, పేర్లు నమోదు చేయించాలని తెలిపారు. గ్రౌండ్ మ్యాపింగ్ కి సంబంధించి ఇంకా చేయని సచివాల యాలు ప్రైవేట్ లేదా ప్రభుత్వ గ్రౌండ్ లను గుర్తించి మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అసైన్మెంట్ భూములకి సంబంధించి చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించి ఎలాంటి తప్పిదాలు లేకుండా వచ్చే సోమవారం నాటికి జాయింట్ కలెక్టర్ లాగిన్ కి ధృవీకరించి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని మండలాల తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్లోజాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, హౌసింగ్ పీడీ సిద్దలింగమూర్తి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అభివద్ధి ఉద్యోగ వాణిద్యానికి ప్రొత్సాహం..!

- పార్లమెంటులో ఎంపీ డా.సంజీవ్‌కుమార్ అడిగిన అంశాలు - కేంద్ర మంత్రి అర్జున్‌ముండా సమాధానాలు



**కర్నూలు విద్య, డిసెంబరు 12, ప్రభాతవార్త:** దేశంలో ఉద్యానవనం ఎగుమతులకు సంబం ధించి మరింత అభివృద్ధి జరగాలన్న అంశంపై కర్నూలు పార్లమెంటు సభ్యులు డా.సంజీవ్‌కుమార్ పార్లమెంటులో సూచించారు. ఈమేరకు ఆయన ఉద్యోగవన పంటలపై కొన్ని ప్రశ్నలు సంధించారు. ఆయన ప్రశ్నలకు కేంద్రమంత్రి అర్జున్‌ముండా సమాధానాలు ఇచ్చారు. పూర్తి వివరాలు ప్రపంచ వాణిజ్య రంగంలో భారతదేశ వాటా కూరగాయలు, పండ్ల విషయంలో 1 శాతం మాత్రమే ఉంది పెంచే ఉద్దేశ్యం ఉందా అని ప్రశ్నించారు. అందుకు అర్జున్‌ముండా సమాధానం ఇస్తు భారత ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యలు వలన ప్రస్తుతం భారతదేశం 351.92 మిలియన్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులను ఉత్పత్తిచేస్తుంది. ఇది ప్రపంచంలో పండ్ల, మరియు కూరగాయల ఉత్పత్తి 11.38 శాతం వాటాతో రెండవస్థానంలో ఉంది. భారతదేశంలో యొక్క పండ్లు, పూలు, కూరగాయాలు, సుగంధ్రద్వాలు వాణిజ్యపరంగా 6438.0 మిలియన్ డాలర్లతో 1.6 శాతం వాటాగా ఉంది. 2021 సంవత ్సరం నుండి 2022 సంవత ్సరంలో 1.4 శాతం నుండి 1.6 శాతం వాణిజ్యం పెరిగినట్లు వారు తెలిపారు. మరోప్రశ్న భారతదేశం యొక్క వాణిజ్యవాటాను పెంచడానికి రూపొందించిన పాలసీ వివరాలు తెలపాల్సిందిగా ఎంపీ కోరారు. దీనికి అర్జున్ ముండా సమాధానం ఇస్తు భారతదేశ ఉద్యాన వాణిజ్యాన్ని పెంచడానికి భారతప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ప్రపంచవాణిజ్యంలో భాగస్వామ్యం సాధించడానికి ప్రాసెస్ చేయబడిన ఆహార ఉత్పత్తుల ఎగుమతి ఫాస్ట్‌ఫుడ్ ఎగుమతి చేయడానికి ఆర్థికసాయం అందిస్తు ప్రత్యక్షంగా వాణిజ్య సదస్సులు నిర్వహిస్తు ఎగుమతులు పెంచడానికి అమ ్మకందారుల సమావేశాలు ఎగుమతి ప్రమోషన్ ఫోరంలో ఏర్పాటు చేస్తామని వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలు కృషి విజ్ఞాన కేంద్రాలు మొదలగు సంస్థలతో అనుసంధానం చేస్తు పారిశ్రామికవేత్తలను ప్రొత్స హిస్తు ఎగుమతిదారులుగా తీర్చిదిద్దడానికి అన్నిచర్యలు తీసుకున్నట్లు కేంద్రమంత్రి అర్జున్‌ముండా తెలియజేశారు. రైతులు తగిన నిల్వ సౌకర్యాలు రవాణా సదుపాయాలు లేనిపరిస్థితులు ఎదుర్కొంటూ ఉన్నందున వాటిని వివరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి అన్న ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తు భారతప్రభుత్వ హార్టికల్చర్ యొక్క సమగ్ర అభివృద్ధి కోసం నేషనల్ హార్టికల్చర్ బోర్డు ఏర్పాటు చేసి దుంపపంటలు, సుగంధ ద్రవ్యాలు మొదలగు ఉత్పత్తుల నిల్వ ఉంచడానికి కోల్డ్ సో ్టరేజ్‌లు నిర్మించడానికి దేశంలో 35 శాతం కొండ ప్రాంతాల్లో 50 శాతం, కాశ్మీర్ టిబెట్ ప్రాంతాల్లో 75 శాతం సబ్సిడీలతో నిర్మించడం కోసం వివిధ క్రిడెట్ లింక్ బ్యాంకుల ద్వారా ఆర్థికసాయం అందిస్తు ప్రధాన మంత్రి కిసాన్ సంపదయోజన ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ పరి శ్రమల మంత్రిత్వశాఖ ద్వారా కోల్డ్‌షైన్‌ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఏర్పాట్లు చేస్తు రైతులకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు మంత్రి అర్జున్‌ముండా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకటిగా అవిర్భవిస్తున్నది ప్రభుత్వానికి తెలియదా? ఉత్పత్తి మరియు పరిశోధనలో రికార్డు వృద్ధితో దేశంలోనే ప్రధాన హార్టికల్చర్ హాబ్ డ్రోన్ మరియు రోబోటిక్ ఉపయోగించి 312.34 లక్షల మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి లో ఉద్యానవనం హార్టికల్చర్‌లో సాంకేతికలను డా.వైయస్ఆర్ విశ్వవిద్యాలయం ప్రొత్సహిస్తు ఉంది. అలా అయితే దేశం అంతటా ఇలాంటి విధానాలను పునరావృతం చేయాలని ప్రభుత్వం యోచిస్తుందా? అని ప్రశ్నించిన ఎంపీ సంజీవ్ కుమార్ ప్రశ్నకు సమాధానం అర్జున్‌ముండా ఇస్తు అవును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకటిగా ఎదుగుతుందని కేంద్ర ప్రభుత్వానికి తెలుసునని హార్టికల్చర్ హాబ్‌లు, హార్టికల్చర్ పంటలు ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్‌లో 276.98 లక్షల మెట్రిక టన్ను లుగా ఉందని ఈవిషయంలో డా.వైయస్ఆర్ విజ్ఞాన విశ్వవిద్యాలయం దృష్టిసారించి డ్రోన్‌లు, రోబోటెక్స్ ఉపయోగించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూ హార్టికల్చర్ మరియు వ్యవసాయంలో చాల పురోగతి సాధించిందని వారు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయ బృందాలకు డ్రోన్‌లను అందించే పథకం 2024-25 నుండి ప్రారంబించి వారికి 80 శాతం సబ్సిడితో రూ.8 లక్షలు కేటాయించి పత్తులు పెంచుకోవడానికి అన్నిరకాలుగా సహాయం చేస్తుందని కేంద్రమంత్రి అర్జున్‌ముండా తెలిపారు.

# మాల ధారణం.. నియమాల తోరణం..!

- అయ్యప్పస్వామి దీక్ష.. మానసిక ఆరోగ్యానికి రక్ష..

**మాల ధారణం.. నియమాల తోరణం.. ఏక భుక్తం శివార్పణం.. అంటూ కార్తీక మాసంలో హరిహర సుతుడు అయ్యప్ప స్వామి నామాన్ని జపిస్తూ భక్తులు అయ్యప్ప దీక్షను కొనసాగి స్తున్నారు.. అయ్యప్పస్వామి దీక్షను మణిమాలతో ప్రారంభిస్తారు.. ఈ దీక్షను మండల కాలం అనగా 41 రోజుల పాటు కొనసాగిస్తారు..**



**కోసిగి, డిసెంబరు 12, ప్రభాతవార్త**

ఈ దీక్షలో ఉండే వారు రుద్రాక్ష, తులసి, చందనం, స్పటికం, పగ డాలు, తామర పూసలు మాలలు ధరిస్తారు.. ఇవి శారీరక, మానసిక ఆరోగ్యాన్నిస్తాయి.. ఈ మండల కాలంలో ఏదైన దీక్ష చేపడితే అదంతా మిగిలిన జీవితానికి ఆదర్శం.. శబరిమలైలోని 18 మెట్లును ఎక్కి మణికంఠస్వామిని దర్శించుకోవడంతో ఈ దీక్ష ముగి స్తుంది.. ఈ కాలంలో ఎలాంటి హంగు, ఆర్భాటాలు లేకుండా సామాన్య జీవనం గడపడం అలవడుతుంది.. అయ్యప్ప మాలను ఎందుకు వేసుకుంటారు.. దీక్షలో నల్లని దుస్తులే ఎందుకు ధరించాలంటే మణికంఠుని దీక్షలో భాగంగా కటిక నేలమీద పడుకో వడం, 41 రోజుల పాటు చల్లని నీళ్లతో స్నానం చేయడం, పాదరక్షలు వేసుకోకపోవడం, నల్లని దుస్తులను మాత్రమే ధరించడం, ఏక భుక్తం వంటి కఠిన నిబంధన లను పాటిస్తారు.. హిందూ పంచాంగం ప్రకారం కార్తీక మాసం నుంచి మకర సంక్రాంతి వరకు శబరిగిరుల్లో శివకేశవుల కుమారైన మణికంఠుడు అయ్యప్పస్వామి మాలను ధరించి దర్శనం చేసు కుంటారు.. 41 రోజుల పాటు కఠినమైన నియమ నిష్టలు, భక్తి శ్రద్ధలతో అయ్యప్ప దీక్షను కొనసాగిస్తారు..స్వామి దీక్షలో ఉండేవారంతా నల్లని దుస్తులను ధరిస్తారు.. ఎందుకంటే శనిదేవుడుకి నల్లని రంగు అంటే మక్కువ, ఆ రంగు బట్టలను ధరించి నిత్యం పూజల్లో పాల్గొనే వారిపై శని ప్రభావం ఏ మాత్రం ఉండదని భక్తులు నమ్ముతారు.. అంతేకాదు చలికాలంలోనే అయ్యప్పస్వామి మాలను ధరించడం వల్ల ఈ నల్లని దుస్తులు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి.. ఈ దీక్ష చేపట్టిన వెంటనే మానవుడు మాధవుడిగా పరివర్తనం చెందడం ప్రారంభి స్తారని భక్తుల విశ్వాసం.. అయ్యప్ప మాలను ధరించిన వెంటనే ప్రతి ఒక్కరిలోనూ నేను అనే (అహంకారం) భావన తొలగిపోతుంది.. శరీరానికి ఉండే పేరు, వాటి కోసం ధరించే దుస్తులు, తీసుకునే ఆహారం, శారీరక సౌఖ్యాలు, ఆచార వ్యవహా రాలు, దినచర్య అంతే ఒకే చోట చేపట్టగానే పూర్తిగా...

2లో

# జి.డి.ఎస్ అందరిని.. రెగ్యులర్ చేయాలి..!

**కర్నూలు,డిసెంబర్ 12,ప్రభాతవార్త:** కమలేష్ చంద్ర కమిటీ నివేదిక ప్రకారం వెంటనే సమస్యలు పరిష్కారించాలని ఎఐజిడిఎస్‌యు డివిజనల్ అధ్యక్షుడు కామ్రెడ్ ఎ లక్ష్మిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కేంద్ర కమిటీ పిలుపు మేరకు 12వ దేశ వ్యాప్త నిరవధిక సమ్మె కర్నూలు హెడ్ పోస్టాఫీస్ ఆవర ణంలో జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికి తపాలశాఖలో పని చేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులకు ఇంకా స్వాతంత్రం రాలేదని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో ఎంతో అర్భాటంగా బ్రిటిష్ కాలం నాటి చట్టాలు దేశ అభివృద్ధికి నిరోధకాలని తెలపుతు వాటిని తొలగిస్తున్నారు. కానీ తపాల శాఖకు జీవమైన జిడిఎస్ వ్యవస్థ యొక్క దౌర్భాగ్యపు స్థితిని మోడీ పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. కమలేష్‌చంద్ర కమిటీ జిడిఎస్‌ల భాగోగుల కోసం వేసినది అని ఆ కమిటీ రిపోర్టులే మూడు సంవత్సరాలు దాచి పెట్టిందని దానిని భహిర్గతం చేయటం కోసం ఏఐజిడిఎస్ యూనియన్ చేసిన కృషి వెలకట్టలేనిదని ఆయన తెలిపారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం కమిటీ నివేదిక లోని పని గంటల భారం తీసివేసి అందరికీ ఎనిమిది గంటల పనికల్పించాలి, 12, 24, 36 సంవత్సరాల సర్వీసు గల వారందరికి ఇంక్రీమెంట్లు , గ్రూప్ ఇన్సూరెన్స్ 1.50 నుండి 5లక్షలకు పెంచాలి, ఆచరణ సాధ్యం కాని టార్గెట్ పేరుతో ఉద్యోగులను వేధించడం మానాలని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న జిడిఎస్ ఉద్యోగులు ప్రవీణ్‌కుమార్, క్రిష్ణ, జగన్, శ్రీనువాసులు, రత్నమయ్య, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఒత్తిడిని.. అధిగమించేందుకు యోగ..!

- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు విద్య, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఈనెల 16 నుండి 17 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గజియాబాద్ లో జరిగబోయే రెండవ ప్రపంచ యోగా పోటీలకు కర్నూలు నగరానికి చెందిన యోగ క్రీడాకారులు ఎంపిక కావడం శుభపరిణామమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మంగళారం కర్నూలు నగరంలోని టీజీవి నివా సంలో అంతర్జాతీయ యోగ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈసందర్భంగా టీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తన దైనందిన జీవితంలో మానసిక ఒత్తిడిని అధికమించేందుకు యోగా సాధనవైపు అడుగులు వేయాలన్నారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోఢీ నేతృత్వంలో ప్రపంచ దేశాలు యోగా వైపు అడుగులు వేస్తు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతున్నారన్నారు. జిల్లా కూడ క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తుండడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్‌శెట్టి, యోగా శిక్షకులు మునిసా ్వమి, ప్రసన్న, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసాధికారత జగనన్నతోనే సాధ్యం..!

**నంద్యాల క్రైం, డిసెంబరు 12, ప్రభాతవార్త:** విద్యాసాధికారత జగనన్నతోనే సాధ్యమని మంగళ వారం వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సురేష్‌యాదవ్, వైసీపీ విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య, యువజన సంఘాల జేఏసి చైర్మన్లు డి రాములు, రామినేని రాజునాయుడు, జేఏసి అధ్యక్షులు బందేల ఓబులేసులు పేర్కొన్నారు. మంగళవారం 10 వేల మంది విద్యార్థిని విద్యార్థు లతో ర్యాలీ నిర్వహించారు. దిక్కులు పిక్కటిల్లెలా విద్యార్థిలోకం నినదించింది. ముందుగా పద్మావతీ నగర్‌లోని జ్యోతిరావుపూలే విగ్రహం దగ్గర నుంచి శ్రీనివాససెంటర్ దివంగత ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరుకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసకువస్తు విద్యార్థుల సంక్షేమం కొరకు విద్యాకానుక, విద్యా దీవెన, వసతి దీవెన లాంటి ఎనో ్న ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు అమలుచేస్తు విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని జగనన్న గోరుముద్దకు శ్రీకారం చుట్టారన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ పాఠశాలలను సాంఘీక సంక్షేమ వసతి గృహాలను కళాశాల భవనాలను నాడు నేడు అనే కార్యక్రమంలో ఎంతో తీర్చిదిద్ది విద్యార్థులకు ఉన్నత మైన విద్యను అందించారని జగనన్న ప్రభుత్వానికి మళ్లి అండగా ఉంటామని పేర్కొన్నారు. మా బ్రతుకులు మారాలంటే మా తలరాతలు మేమే రాసుకోవాలంటే ఉన్నత విద్య, అత్యున్నత ఉద్యోగ అవకాశాలతో జీవన స్థితిగతుల్లో సమూలమైన మార్పురావాలంటే మళ్లి జగనన్ననే ముఖ్యమంత్రి కావాలని కోరారు. ఈకార్యక్రమంలో కన్వీనర్లు షేక్ రియాజ్, జయరాజు, రవీంధ్రనాయక్, నాగరాజు, రమేష్,గుట్టపాడు రాజు, విద్యార్థి విభాగం నేతలు రెడ్డిపోగు ప్రశాంత్, దీలీప్, గౌతమ్, దివాకర్, అశోక్, ఖాదర్, బాలనాయక్‌లు పాల్గొన్నారు.



## బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



**ఆళ్లగడ్డ, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని సత్రం వీధిలో మంగళవారం ఆళ్లగడ్డ టిడిపి తాలూక యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారెంటీ కర పత్రాలు ప్రజలకు పంపిణి చేసి చంద్రబాబు నాయుడు అవశ్యకతను ప్రజలకు వివరించారు. టిడిపి ప్రకటించిన భవిష్యత్తు గ్యారెంటీలోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.1.22 లక్షలు అందబో తుందని రాబోయే ఎన్నికల్లో టిడిపిని అశీర్వదించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి చాంద్‌బాష, శ్రీనివాసులురెడ్డి, శేఖర్‌రెడ్డి, తులసిరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలనను సాగనప్పుదాం



**గోనెగండ్ల డిశంబరు 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది ఈపాలనను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కావాలని మేజర్ సర్పంచ్ హైమా వతి. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, టౌన్ అధ్యక్షుడు రమేష్‌నాయుడు పిలుపునాచ్చారు. మంగళ వారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పలు వీదుల్లో టీడీపీ నాయకులు పర్యటించారు. బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. అని రైతు వ్యతిరేఖ ప్రభుత్వంగా మారిన వైసిపికి ఇక చమరగీతం పాడాల్సిన సమయం దగ్గర పడిందని ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే వారి పై కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫకృద్దీన్, జిలాన్, లక్ష్మీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులకు కిట్ల పంపిణీ



**చాగలమర్రి, డిసెంబర్12, ప్రభాతవార్త:** గ్రామీణ స్థాయిలో వివిధ క్రీడాంశాల్లో ప్రావీణ్యం పొంది ఉన్న క్రీడాకారులను వెలికితీసేందుకు జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సచివాలయ స్థాయి నుండి క్రీడలను ప్రోత్సహించడానికి ఆడుదాం ఆ ంధ్ర పోటీలను నిర్వహిస్తున్నారని ఎంపిపి వీరభద్రుడు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో మహబూబ్ దౌలా ఆధ్వర్యంలో మండలంలోని 17 సచివాలయాలకు క్రీడాసామాగ్రిని ఎంపిపి వీరభద్రుడు సచివాలయాల కార్యదర్శులకు అందించారు. ఒక్కొక్క సచివాలయానికి ఒక్కొక్క క్రీడాంశానికి సంబంధించి మూడు కిట్ల చొప్పున క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, క్యారమ్‌బోర్డులకు సంబంధించి 14 కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఈనెల 15వ తేది నుండి 25వ తేది వరకు సచివాలయస్థాయిలో, 20వ తేది నుండి 30తేది వరకు మండలస్థాయిలో, 26వ తేది నుండి 30వ తేది వరకు నియోజకవర్గస్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ గోవిందయ్య, మేజర్ గ్రామ పంచాయతీ ఈవో నాగమణి, కార్యదర్శులు దస్తగిరి, వెంకటేశ్వర్లు, సబియా, స్వర్ణకుమార్, ఏసుదాసు, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## నెలలోగా సీసీ రోడ్లు,కుళాయిలు వేపిస్తాం

### - వైసీపీ యువనాయకుడు బుగ్గన అర్జున్‌రెడ్డి



**బేతంచెర్ల, డిసెంబర్12, ప్రభాతవార్త:** పట్టణంలోని సంజీవనగర్, హనుమాన్ నగర్ కాలనీల్లో అవసరమైన మేరకు సీసీ రోడ్లు, నీటి కుళాయిలను వేపిస్తామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు వైసీపీ యువనాయకుడు బుగ్గన అర్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి, ఇతర నాయకులతో కలిసి సంజీవనగర్, హనుమాన్‌నగర్ కాలనీల్లో ఆయన పర్యటించారు. నూతనంగా వేసిన సీసీ రోడ్లను, డ్రైనేజీ కాలువలను ఆయన పరిశీలించారు. పలు వీధుల్లో సీసీ రోడ్లు, నీటి కుళాయిలు కావాలని ఆయా కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకురాగా వాటిని నెలలోగా వేయిస్తామని భరోసా ఇచ్చారు. వారితోపాటు వైసీపీ నాయకులు గూని నాగరాజు, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున, బాలుడు, సాయికిరణ్, కృష్ణమూర్తి, రామానాయుడు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం - క్రాంతినాయుడు



**పత్తికొండ, డిసెంబర్12, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్‌కు ఒకసారి అవకాశం ఇవ్వాలని పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ క్రాంతినాయుడు కోరారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తో సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. పత్తికొండ నియోజకవర్గ పరిధిలో ఎన్నో రూపాల్లో పోరాటాలు చేసి పత్తికొండ టమోట అమ్మకాలు మార్కెట్‌లో జరుగుతున్నాయంటే, టమోట జ్యూస్ ఫ్యాక్టరీ, పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటుకు ఎన్నో పోరాటాలు చేశామన్నారు. హంద్రీనీవా పిల్లకాలువల ద్వారా చెరువులకు నీరు నింపే కార్యక్రమం, వైద్య సదుపాయాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ఇందిరా క్రాంతి యాత్రలో భాగంగా పల్లెయాత్ర, పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఇంతవరకు ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్‌గౌడ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించండి



**ఉయ్యాలవాడ, డిసెంబర్12, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం అంగన్‌వాడీ వర్కర్లు సమస్యలను వెంటనే పరిష్కరించాలని దీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు, పురిటి బిడ్డల నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్‌వాడీ వర్కర్లు, మిని వర్కర్లు, హెల్పర్లు సేవలు అందిస్తున్నారన్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం చెల్లించడంలేదని, నిత్యవసర వస్తువులు రోజు రోజుకు పెరుగుతున్నాయని కాని మాకు మాత్రం జీతాలు పెరగడంలేదన్నారు. అలాగే అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్ని సకాలంలో చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు వచ్చాయన్నారు. పక్క రాష్ట్రంలో కంటే మన రాష్ట్రంలో పనిచేసే అంగన్‌వాడీ వర్కర్లకు రూ.1000లు ఎక్కువగా ఇస్తామని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని కాని ఇంతవరకు అమలుకాలే దన్నారు. విధి నిర్వహణలో చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వడంలేదన్నారు. చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం తప్పనిసరిగా ఇవ్వాలని వారు కోరారు. అంగన్‌వాడీలు దశల వారిగా అనేక ఆందోళనలు చేసిన ఫలితంలేదన్నారు. డిసెంబర్ 8 నుండి సెంటర్లను మూసివేసి నిరవధికంగా సమ్మె చేయాలని సీఐటీయుసీ, ఏఐటీయుసీ, ఐఎఫ్‌టీయు అనుబంధ అంగన్‌వాడీ యూనియన్లు నిర్ణయించారన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**గడివేముల, డిసెంబర్12, ప్రభాతవార్త;** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని న్యూ బిగినింగ్స్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని గడిగరేవుల జెడ్పీ హెచ్‌ఎస్ పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎం దస్తగిరమ్మ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల కార్మిక వ్యవస్థ గురించి, పిల్లల అక్రమ రవాణా గురించి వివరించడం జరిగిందన్నారు. అలాగే పిల్లలు విద్యకు సంబంధించిన నైపుణ్యాల గురించి తెలియజేసినట్లు చెప్పారు. విద్యార్థులు చదువులో రాణిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని, జీవితంలో స్థిరపడవచ్చని చెప్పారు. బాల్యవివాహాల నిర్మూలన, వాటి వల్ల జరిగే నష్టాలపై కూడా విద్యార్థులకు తెలియజేసినట్లు చెప్పారు. ట్రస్టు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 14వ తేదిన నంద్యాలలో టీడీపీ ఆధ్వర్యంలో దళిత శంఖారావం..



**నంద్యాల, డిసెంబరు 12, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రావాల్సిన అనేక సంక్షేమ పథకాలు అకారణంగా రద్దు చేశారు. అందుకు నిరసనగా ఈనెల 14వ తేదిన నంద్యాల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో దళిత శంఖారావం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దామోదరం నాగశేషులు తెలిపారు. ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో దళితుల పట్ల వైసీపీ ప్రభుత్వం దాడులు చేస్తూ వస్తుందని అనేక పథకాలు రద్దు చేసిందని దళితులను చంపిన వ్యక్తులకు ఉన్నత పదవులు వారి మంత్రుల పక్కన కూర్చో పెట్టుకోవడం వంటి సంఘటనలు కళ్లారా చూస్తున్న దళితులు ఆక్రోషంతో మండిపడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావుతో పాటు జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, నంద్యాల నియోజకవర్గంలోని టీడీపీ కన్వీనర్లు, సమన్వయకర్తలందరూ హాజరు అవుతారని తెలిపారు. జిల్లా నలుమూలల్లో ఉన్న దళితులు వేలాదిగా ఈ కార్యక్రమానికి తరలి రావాలని నాగశేషులు పిలుపునిచ్చారు.

# మాల ధారణం.. నియమాల తోరణం..!

(మొదటి పేజీ తరువాయి ) :

మారిపోతాయి.. అందుకే అయ్యప్ప మాలను ధరించిన వ్యక్తిని అంతర్థానంలో భగవంతుడి స్వరూపంగా జీవులందరిలోనూ దేవుడు ఉన్నాడనే భావనతో 'స్వామి' అని పిలవాలని అయ్యప్ప దీక్షలో ఈ నిబంధన ఉంది.. హిందూ ఆధారాల ప్రకారం, సాధారణంగా కార్తీకమాసం నుంచి మకర సంక్రాంతి మధ్యలో 41 రోజుల పాటు అయ్యప్ప మాలను ధరిస్తారు.. అయితే తల్లిదండ్రులలో ఎవరు మరణించినా వారు కనీసం సంవత్సరం పాటు మాలను వేసుకోకూడదు.. అలాగే భార్య మరణించిన తర్వాత 6 నెలల వరకు అయ్యప్ప దీక్షకు దూరంగా ఉండాలి.. అయ్యప్ప దీక్షలో ఉండేవారు నేలపై నిద్రించడం వల్ల వెన్నునొప్పి సమస్యలు తొలగిపోతాయి.. కండరాలు బలపడేందుకు దోహదపడుతుంది.. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.. తెల్లవారుజామునే నిద్ర లేచి చల్లని స్నానం చేయడం వల్ల శరీరంలోని నాడీ వ్యవస్థ ఉత్తేజంగా మారుతుంది.. ప్రతిరోజు దుస్తులను తడిపి శుభ్రం చేసుకోవడం అలవాటుగా మారుతుంది.. క్రమం తప్పకుండా స్వామి పూజలో పాల్గొనడం వల్ల సంఘజీవనానికి బాటలు వేస్తుంది.. దీపారాధన చేయడం వల్ల ఆధ్యాత్మికతపై ఆసక్తి పెరుగుతుంది.. శాకాహారమే తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగా ప్రయోజనకరంగా ఉంటుంది.. అయ్యప్ప స్వామి మాల జన్మజన్మల పాపహరణం అని ఈ మాల వేయడం వలన ఆధ్యాత్మిక భావనతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో మెరుగుపడి లక్షలాది కుటుంబాలు అయ్యప్ప స్వామి సేవలో గడుపుతున్నారని ఇది మానవునికి దేశానికి ఎంతో ప్రయోజనం అని ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు తెలుపుతున్నారు.. పుడితే మనిషి హిందువుగానే పుట్టాలని, భారత దేశపు వారసులుగానే బతకాలని నినాదించాలి.. ఎట్టి పరిస్థితుల్లోనూ 41 రోజులకు తక్కువ కాకుండా మండల దీక్షను చేయాలని అటువంటి వారికి మాత్రమే మాలలు వేయాలని, అర్థ మాలలు, పావుమాలలు వేయకూడదని, ఇటువంటి దీక్షలు చేపట్టరాదని గురువులు స్పష్టం చేస్తున్నారు.. అందుకే కార్తీకమాసంలో అయ్యప్ప దీక్షను స్వీకరించిన వారికి సకల రోగాలతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని, అందరు జీవితకాలంలో ఒక్కసారైన ఈ అయ్యప్పమాల దీక్షలను తీసుకుని పలువురికి ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నారు..

## సీఎం ఇచ్చిన హామీలు అన్నింటినీ అమలు చేయాలి



**ఆదోనిలీగల్ డిసెంబర్12, ప్రభాతవార్త;** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికల్లో అంగన్‌వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, సీఐటీయూ సీనియర్ నాయకులు మహానందరెడ్డి, ఏఐటీయూసీ పట్టణ నాయకులు టి.వీరేష్ అన్నారు. ఈమేరకు మంగళవారం ఆదోనిలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ యూనియన్ మండల నాయకులు, సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా, నిరవధిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాదన కోసం నేటి నుంచి సమ్మెబాట పట్టినట్లు చెప్పారు. అంగన్‌వాడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేస్తూ శాంతియుత నిరసనలు, ధర్నాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అంగన్‌వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, కనీస వేతనాలు పెంపుదల చేయాలని, ఆరు నెలల నుంచి బకాయి పడ్డ సెంటర్ అద్దెలు టీఏ బిల్లులు తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఆయాలు పోదన్నతులు వయోపరిమితి 50 సంవత్సరాలు పెంపుదల, రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్‌గా గుర్తించి వేతనాలు పదోన్నతులు కల్పించాలన్నారు. మెడికల్ లీవ్‌లు సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు, సీఐటీయూ నాయకులు తిప్పన్న, గోపాల్, ఐఎఫ్‌టీయూ నాయకులు వెంకప్ప, అంగన్‌వాడీ వర్కర్లు పద్మ, రేణుక, సరోజ, వీరమ్మ, మీనాకుమారి, రిజ్వానా, జానకి, శారద, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

**దేవనకొండ, డిసెంబరు 12, ప్రభాతవార్త :** తపాల శాఖలో పనిచేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులు మంగళవారం నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా తపాల ఉద్యోగులు నరేంద్రగౌడ్ మాట్లాడుతూ సివిల్ సర్వెంట్ హోదా ఎనిమిది గంటల పని భారం కల్పించాలన్నారు. సీనియర్ గ్రామీణ తపాల ఉద్యోగులకు 12, 24, 36సంవత్సరాల సర్వీసులకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని కోరారు. గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపాల ఉద్యోగులు షేక్షావలి, సుభాన్, ఉదయ్ కుమార్, సరస్వతి, రాజు, కౌలుట్లయ్య, నర్సోజి, నాగరాజు, బడేసావలి, మునిస్వామి, మల్లికార్జున, హరీష్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

**ఆస్పరి, డిసెంబరు 12, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా నాయకులు హనుమంతు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో సిఐటియు, ఏఐటియుసి కార్మిక సంఘాల రాష్ట్ర పిలుపుమేరకు అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె నిర్వహించారు. ముందుగా అంగన్‌వాడీ కేంద్రం నుండి ర్యాలీగా బయలుదేరి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడి హెల్పర్లకు తెలంగాణ కన్న అదనంగా రూ.1000లు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. మాటిచ్చి నాలుగున్నరేళ్లు కావస్తున్నా ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. వివిధ దశలలో నిరసనలు చేసినా పట్టించుకోలేదన్నారు. శిశు సంక్షేమ శాఖ మంత్రి ఐసిడిఎస్ యూనియన్ సంఘాలతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది తప్ప నేటివరకు సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో సమ్మెకు దిగడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు అంగన్‌వాడీలకు సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్‌గా మార్చాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, డ్యూటీలో చనిపోయిన వారికి వారి కుటుంబంలో ఉద్యోగం కల్పించి టిఏ, డిఏలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి నాయకులు రంగస్వామి, చంద్రశేఖర్, విరుపాక్షి, బాల కృష్ణ, క్రిష్ణమూర్తి, రామాంజిని, హనుమంతు, ఉరుకుందప్ప, అంజినేయ, అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు జ్యోతి, సరోజమ్మ, విశ్వకుమారి, ప్రమీళమ్మ, విజయలక్ష్మి, రాధమ్మ, చిట్టెమ్మ, గీతావాణి, నాగముని, రాధా, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక వనభోజనం

**కొత్తపల్లి, డిసెంబర్12, ప్రభాతవార్త :** మండలం కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పార్వతిదేవి సమేత శ్రీ తాండవమల్లేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం కార్తీకమాసం ముగింపు సందర్భంగా వనభోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలోని దేవతమూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీ తాండవమల్లేశ్వర స్వామి వారికి పల్లకిలో భాజ, భజంత్రీల మధ్య విధులవెంట ఊరేగించారు. కార్తీకమాసం చివరి రోజు అమవాస్య కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కాయ, కర్పూరము సమర్పించి పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక వికాసం

**గోనెగండ్ల డిశంబరు 12 ప్రభాతవార్త :** క్రీడలతో క్రీడాలకారులకు మానసిక, శారీరక వికాసం వస్తుందని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈనెల 15 నుంచి గ్రామాల్లో అడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఎంపీడీవో సమావేశం భవనం నందు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు, పీఈటీ మాస్టర్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఐదు రకాల ఆటలు ఆడుతారని అందులో ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15 నుంచి 20 వరకు గ్రామాల్లో 21 నుంచి జనవరి 4వరకు మండల స్థాయిలో క్రీడలు నిర్వహిస్తుమన్నారు. ఈ క్రీడలతో గ్రామీణ క్రీడాకారులలో నైపుణ్యాన్ని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి నాగేష్, ఈవో సతీష్, కార్యదర్శి తాటికొండ వెంకటేశ్వర్లు, బైలుప్పల వెంకటేశ్వర్లు, తోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువురాని గాడిద అంటారు... మరి విజ్ఞానం కోసం గాదిపాలకు ప్రాధాన్యత

**మిడుతూరు, డిసెంబర్12, ప్రభాతవార్త;** ఇంటి పెద్దలకు పిల్లలకు క్రమశిక్షణ పెట్టే మార్గంలో భాగంగా మొదటి తిట్టు చదువురాని గాడిద అనే తిట్టుకు ప్రథమ ప్రాధాన్యత ఉంటుంది. మరోవైపు చనువుగా ఉన్న వారిని ప్రేమతో రారా గాడిదా అని కూడా పిలుస్తారు. కానీ మరోవైపు గాడిద పాలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. గ్రామాల్లో గాడిదని వెంటబెట్టుకొని పాలు అమ్ముతామంటూ వీధివీదిన తిరుగుతారు. కారణం ఆ పాలకు గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే చిన్నారులకు తక్కువ మోతాదులో గాడిదపాలు తాగితే ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవని చురుగ్గా ఉంటారని, ఆరోగ్యంటా ఉంటారని, ముఖ్యంగా విజ్ఞానం పెరుగుతుందని గ్రామీణ ప్రాంతాల్లో ఒక నమ్మకం. ఇప్పటికీ గ్రామాల్లో గాడిదపాలు అమ్మే విక్రయదారులు అక్కడక్కడ కనబడు తుంటారు. చదువురాని వారిని గాడిదలా సంబోధించే పెద్దలు, విజ్ఞానం కోసం ఆరోగ్యం కోసం ఆ గాడిదపాలకే ప్రాధాన్యత ఇవ్వడం కొసమెరుపు, మిడుతూరులో వీధుల్లో గాడిదపాలు విక్రయిస్తున్న దృశ్యం కనబడింది.

## ఘనంగా ముగిసిన భారతదేశ భాషా వారోత్సవాలు

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో ఉర్దూభాష అభివృద్ధికి ఎల్లప్పుడు తమ వంతు కృషి ఉంటుందని ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ డా.ఎస్ఎండి నౌమాన్ అన్నారు. అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుముల్లా రహీం అధ్వర్యంలో ముల్లాన్ పేట ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ బేగం అధ్యక్షతన భారతదేశ భాషల వరోత్సవాలు ముగింపు ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఏపీ ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ డా.ఎస్ ఎండి నౌమాన్, జమియతే ఉల్మా నంద్యాల జిల్లా అధ్యక్షులు మౌలాన ఖలీల్ అహ్మద్, ఏపీ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా నౌమాన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా అమలు చేయడం హర్షణీయం అన్నారు. ఉర్దూభాష భారతదేశంలోని ప్రతిపౌరుడు యొక్క భాష ఉర్దూ మాధ్యమం పాఠశాలలను, విద్యార్థులే కాక ఆంగ్ల తెలుగు మాధ్యమంలోని విద్యార్థులు కూడ ఉర్దూ భాషను ద్వితీయభాషగా చదువు కొనసాగించాలని కోరారు. ఉర్దుబాష అభివృద్ధికి తమవంతు ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుముల్లా రహీం మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగంలో 22 బాషలను ఆమోదం పొందినది ప్రతి భాష అభివృద్ధి ప్రతిఒక్కరు కలిసికట్టుగా కృషిచేయాలన్నారు. ఈసందర్భంగా తమ 37 ఏళ్ళ సర్వీస్ కృషి వల్ల నందమూరి నగర్‌లోని ఎయిడెడ్ ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ఎండి ఇబ్రహింను ఉర్దూభాష సేవకుడి గా గుర్తించి అల్‌మదద్ ఫౌండేషన్ తరుపున ముఖ్య అతిధుల చేతులమీదుగా శాలువా మెమోంటో ప్రశంస పత్రంతో సత్కరించడం జరిగింది. సభ్యులు రహింతుల్లా, అబ్దుల్ మజీద్, మొహమ్మద్ రఫీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి మూల్యాంకన సొమ్మును దిగమింగిన అసలు దొంగలేవరో అధికారులే తేల్చాలి

**కర్నూలు విద్య, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఏప్రిల్‌లో నిర్వహించిన ఎస్ఎస్‌సి మూల్యాంకన సొమ్మును దిగమింగిన అసలు దొంగలేవరో అధికారులే తేల్చాని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు డి రామశేషయ్య స్పందన కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డిని పిలిచి వివరణ అడిగితే అంతా చెల్లించామంటూ బుకాయించడం జరిగింది. ఉపాధ్యాయయులు తమకు రావాల్సి సొమ్ము 4 వేల రూపాయల్లో కేవలం రూ.1200 మా త్రమే తమ ఖాతాల జమ అయినట్లు ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా తెలియజేశారు. అప్పటికి మెత్తబడ్డ డిఇఓ గారు ఏవరికి రాలేదో ఏసి గారిని కలవాలని సమాధానం ఇచ్చారు. ఎస్ఎస్‌సి మూల్యాంకన సొమ్మును కాజేసిన వారిలో జిల్లా విద్యాధికారి, అసిస్టెంటు కమిషనరు, సంబంధిత క్లర్క్ ఉన్నారని అవినీతిలో అరితేరిన కొందరు సిబ్బంది సహాయ సహకారాలు అధికారులకు ఉన్నాయంటూ ఉపాధ్యాయులు చెవులు కోరుక్కుంటున్నారు. దాదాపు రూ.48 లక్షల మూల్యాంకన నిధులు కాజేసిన అసలు దొంగలేవరో పూర్తిస్థాయిలో విచారణ జరిగితే బయటపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి బి సుధాకర్, జిల్లా కార్యదర్శి నందిశ్వరుడులు పాల్గొని అధికారులను కోరారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

**గడివేముల, డిసెంబర్12, ప్రభాతవార్త;** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని న్యూ బిగినింగ్స్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని గడిగరేవుల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎం దస్తగిరమ్మ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల కార్మిక వ్యవస్థ గురించి, పిల్లల అక్రమ రవాణా గురించి వివరించడం జరిగిందన్నారు. అలాగే పిల్లలు విద్యకు సంబంధించిన నైపుణ్యాల గురించి తెలియజేసినట్లు చెప్పారు. విద్యార్థులు చదువులో రాణిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని, జీవితంలో స్థిరపడవచ్చని చెప్పారు. బాల్యవివాహాల నిర్మూలన, వాటి వల్ల జరిగే నష్టాలపై కూడా విద్యార్థులకు తెలియజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**ఆదోనిలీగల్, డిసెంబర్12, ప్రభాతవార్త;** ప్రజా రోడ్డు రవాణ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఉద్యోగులు స్థానిక డిపో ముందు ధర్నా చేశారు. రాష్ట్రకమిటీ పిలుపు మేరకు ఆందోళన చేయడం జరిగిందని డిపో సలహాదారుడు లక్ష్మన్న, కార్యదర్శి హరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బసవరాజ్, అధ్యక్షులు దాదా, గ్యారేజీ కార్యదర్శి షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈపీఎస్ 95, సీపీఎస్‌పై ఆప్షన్ నిలుపుదల చేసి ఉద్యోగి ఎప్పుడైనా ఆప్షన్‌ను పొందే వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆర్‌పీఎస్ 2017 అరియర్స్ ఉద్యోగులందరికీ ఒకేసారి చెల్లించి తద్వారా సీపీఎస్ 95కు చెల్లింపులు చేసుకొని, హయ్యర్ పెన్షన్‌ను పొందేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ మించి మినహాయింపు చేస్తూ సంస్థలో ఇదివరకే ఉన్న పరిమితి లేని వైద్యాన్ని అందించాలన్న తదితర డిమాండ్లతో ఆందోళన చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## 2022 నుండి నంద్యాల జిల్లా పీఎఫ్ డబ్బు జమ కావడం లేదు...- మా సొమ్ము ఏమైంది...?

**నంద్యాల విద్య, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుండి నంద్యాల పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది జిల్లా పరిషత్ ప్రావిడెండ్ ఫండ్ (జడ్పీ పీఎఫ్) 2022 సంవత్సరం సెప్టెంబర్ నెల నుండి జీతాలలో పీఎఫ్ కటింగ్ జరిగినప్పటికి జడ్పీ పీఎఫ్ ఖాతాలలో మాత్రం జమ కావడం లేదని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మాధవ స్వామి, కె.సాంబశివుడులు పేర్కొన్నారు. ఈ సమస్యపై తమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయ రాజు, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ మరియు అకౌంట్స్ ఎన్.మోహన్‌రావు, సీఎఫ్ఎంఎస్ ఉన్నతాధికారులకు అమరావతి కేంద్రంలో ప్రాతినిధ్యం చేసినట్లు వారు తెలిపారు. జడ్పీ మరియు మండల పరిషత్ ఉపాధ్యాయుల జీతాలలో పీఎఫ్ కటింగ్ జరిగినప్పటికి ఖాతాలలో మాత్రం జమ కాకపోవడం వల్ల ఆన్‌లైనులో ఎంత బ్యాలెన్స్ ఉందో తెలియడం లేదని అదేవిధంగా నంద్యాల జిల్లాలోని వేలాదిమంది ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత అవసరాల కోసం జడీ పీఎఫ్ లోన్లు దరఖాస్తు చేసుకోవడానికి మరియు పదవీ విరమణకు ఆరునెలల ముందు క్లోజర్స్ దరఖాస్తు చేసుకోవడానికి ఈ సమస్య తీవ్రంగా ఉందని రాష్ట్ర అధ్యక్షులు హృదయ రాజు రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. రాష్ట్ర అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపినట్లు వారు అన్నారు.

## ఆడుదాం ఆంధ్రా కిట్ల పంపిణీ

**వెల్దుర్తి, డిసెంబర్15, ప్రభాతవార్త :** ఆడుదాం ఆంధ్రా కిట్ల(ఆట వస్తువుల)ను మంగళవారం ఎంపిడిఓ శ్రీనివా సరావు పంపిణీ చేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సచివాలయం సిబ్బందికి అందజేశా రు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈనెల 15 నుంచి గ్రామస్థాయిలో క్రీడలు ప్రారంభమ వుతాయన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ (గేమ్స్)ఆడిస్తారన్నారు. ఇందులో ఆడేం దుకు 15 సంవత్సరాలు పైబడిన ఏపికి చెందిన పురుషులు, మహిళలు మీ గ్రామసచివాలయంలో నమోదు చేసుకోవచ్చన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**ఆళ్లగడ్డ, డిసెంబరు 12, ప్రభాతవార్త:** అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటియుసి, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు సీతామహాలక్ష్మీ అన్నారు. సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన దీక్ష చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్‌గా పేరు మార్చాలని నాడు నేడు అమలు చేస్తున్న పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో కూడ మార్పులు చేసేలా నాడు నేడులో చేర్చాలన్నారు. అంగన్‌వాడీలలో రాజకీయ జోక్యం లేకుండా అరికట్టాలన్నారు. అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించేందుకు ఏఐటియుసి, సిఐటియు అనుబంధ సంఘాలు తలపెట్టిన సమ్మెలో భాగంగా తాము దీక్షలో కూర్చున్నామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్ల పద్మ, సుమలత, తిరుపతమ్మ, శివ పుల్లమ్మ, ఆళ్లగడ్డ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, అయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం- ఆంధ్రా క్రీడాసామాగ్రి కిట్లు పంపిణీ

**నంద్యాల టెక్కె, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలను పురస్కరించుకుని నంద్యాల మండల పరిధిలోని గ్రామాల కార్యదర్శులకు క్రీడా సామాగ్రి కిట్లను అందజేశారు. నంద్యాల ఎంపిడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఈకార్యక్రమంలో ఎంపిపీ శెట్టి ప్రభాకర్, ఎంపీడీఓ సుగుణ శ్రీ, ఎంఈఓ బ్రహ్మం నాయక్, ఈఓఆర్‌డీ మహేంద్రరెడ్డిలు ఆయా గ్రామాల కార్యదర్శులకు ఆడుదాం- ఆంధ్రా క్రీడా సామాగ్రి కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీఓ సుగుణ శ్రీ మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి ఉన్న 15 సంవత్సరాలు నిండిన పురుషులు, మహిళలు ఆన్‌లైనులో లేదా సమీప సచివాలయాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని పోటీలు గ్రామ, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈనెల 15నుండి ఫిబ్రవరి 3వ తేది వరకు జరిగే పోటీలలో క్రికెట్, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ డబుల్స్, కబడ్డీ పోటీలు ఉంటాయని క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ క్రీడలకు సంబంధించి క్రీడా సామాగ్రి కిట్లను ఆయా గ్రామాల కార్యదర్శులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలల్లో గెలుపొందిన జట్లకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని ఇప్పటికే గ్రామాల్లో క్రీడా మైదానాలను సిద్ధం చేశామని, మహిళలు, పురుషులకు వేర్వేరుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీకళారెడ్డి, కార్యాలయ ఏఓ పాషా, పంచాయతీ కార్యదర్శులు అంకన్న, అక్బర్ వలి, కీర్తనతో పాటు ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంగన్వాడివర్కర్స్,హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**పగిద్యాల, డిశంబరు 12, ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాల్లు కుర్షిద్‌బీ, సాజిదాబేగం, నాయకత్వంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ మంగళవారం నిరాహారదీక్షలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కరెడ్డి, మండల అధ్యక్షులు రామకృష్ణ, మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. వేతనాలు పెంచాలనీ గ్రాట్యూటీ అమలు సమస్యకొరకు అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం మార్చి 23వతేదీ శాసనమండలిలో ఐసిడిఎస్ మంత్రి అంగన్వాడి యూనియన్లతో మాట్లాడిసమస్యను పరిష్కరిస్తామనీ హామీ ఇచ్చినా అమలుకు నోచుకోలేదన్నారు. అక్టోబరు 9వతేదీన అధికారులతో జరిగిన చర్చల్లో సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీసవేతనం రూ. 26000లు ఇవ్వాలనీ సిఎం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీని అమలు చేయాలనీ రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలనీ 50శాతం పెన్షన్ ఇవ్వాలనీ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచాలన్నారు. గ్యాస్ ప్రభుత్వమే సరఫరాచేయాలనీ పెండింగ్ లో ఉన్న కేంద్రం అద్దెలు చెల్లించాలనీ, 2017 నుంచి టిఏ బిల్లులు చెల్లించాలనీ లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలనీ ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలన్నారు. మూడు యాప్లను రద్దుచేసి ఒకే యాప్ ద్వారా విదులు నిర్వహించే విధంగా చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ దీక్షలోఅంగన్వాడి నాయకురాల్లు కుర్షిద్‌బీసాజిదాబేగం, రాములమ్మ, నాగమణి, వరలక్ష్మి, ప్రభావతి, పద్మమ్మ, అంగన్వాడి వర్కర్లు, వీరికి కెవిపిఎస్ జిల్లా నాయకురాల్లు గంధం ఉశేనమ్మ, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం తనిఖీ



**పాములపాడు, రూరల్ డిసెంబర్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మద్దూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయశాఖ అధికారి పి.పనీశ్వర్‌రెడ్డి తనిఖీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన రైతులకు పంటకోత ప్రయోగం వరి చేనులో చేశారు. పంట కోత ప్రయోగం వలన ఎకరాకు సగటున 42 బస్తాలు దిగుబడి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.ఇ.ఓ.ముర్తుజావలి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తులు సక్రమంగా చేయాలని ఆదేశాలు



ప్యాపిలి డిసెంబరు12(ప్రభాతవార్త): మండల కేంద్రమైన ప్యాపిలిలో కొత్తబస్టాండులో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన మౌలిక

## కంట్రాక్టరుపై మంత్రి బుగ్గన అగ్రహం

సదుపాయాలను మంగళవారం ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం బస్టాండు పరిసరాలను పరిశీలించిన అనంతరం వర్షపునీరు, డ్రైనేజి నీళ్లు ఎలా వెళ్ళుతాయని కంట్రాక్టరును బుగ్గన అడిగారు. పైరేకులు, నీటిపైపులు సరిగ్గా లేవని, మరమ్మతు _లను తొందరగా పూర్తి చేయాలని కంట్రాక్టరును ఆదేశించారు. మరమ్మత్తులు సక్రమంగా చేయకపోతే ఏలాఅని కంట్రాక్టరుపై బుగ్గన అగ్రహం వ్యక్తం చేశారు. 67 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన మరమ్మత్తులను తూతుమంత్రంగా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరమ్మత్తు పనులను అధికారులు పరిశీలించి నాణ్యతగా చేసే విధంగా చూడాలని ఆదేశించారు. ఒక్కసారిగా కంట్రాక్టరుపై సౌమ్యునిగా ఉన్న బుగ్గన అగ్రహం వ్యక్_ం చేయడం చర్చనీయాంశంగా మారింది.

**అంబేద్కర్ విగ్రహానికి స్థలం చూపించండి సారూ..**

రాజ్యాంగ నిర్మాత డాక్టరు బిఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం చూపించండి సారూ అంటూ అంబేద్కర్ విగ్రహ కమిటి సభ్యులు మంగళవారం పాదయాత్ర చేస్తున్న ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. కొత్తబస్టాండు ప్రాంతంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహన్ని రోడ్ల వెడల్పు పనుల వల్ల తొలగించారని, పనులు పూర్తి అయిన తరువాత డివైడర్‌పై ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని మంత్రి దృష్టికి తీసుకుని వచా _రు. పనులను పూర్తి అయినప్పటికి విగ్రహన్ని ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. ఇప్పటికైన ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పందించి అంబేద్కర్ విగ్రహన్ని ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు ఆర్సీ మద్దిలేటి, మేడిమెట్ల శేఖర్, బాలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి - టీజీ భరత్



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 12, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కర్నూల్ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ ప్రజలను కోరారు. నగరంలోని 23వ వార్డు శ్రీరాంనగర్‌లో ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తు_కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని ఇళ్ళకు వెళ్లి ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి మేనిఫెస్టో వివరించి తమ ప్రభుత్వం వస్తే అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. పెరిగిపోయిన కరెంటు బిల్లులు, నిత్యావసర సరుకుల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర అభివృద్ధి జరగడంతో పాటు ప్రజల ఆదాయ వనరులు కూడ పెరుగుతాయన్నారు. కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్థానికంగా పరి శ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. ప్రజలకు మంచిచేసే నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నేతలు గున్నామార్క్, ఆజయ్, భాస్కర్, ఉదయ్, జుబేర్, నాగరాజు, పరమేష్, పృధ్వీ,వినయ్, మల్‌కల్ భరత్, పురుశోత్తమ్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్పటల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా -ఎమ్మెల్యే



**నందికొట్కూరు,డిసెంబర్ 12,ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అంధించాలని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ తెలిపారు. మంగళవారం మెడికల్ ఆఫీసర్ డా.రాంబాబు అధ్యక్షతన హాస్పటల్ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరయిన ఎమ్మెల్యే మాట్లాడుతు ఇటీవలే కోట్లాది రూపాయలతో నూతన భవనం నిర్మాణంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించి ప్రారంభించడం జరిగిందని, తగినంత సిబ్బంది సైతం ఉన్నందున నియోజకవర్గం ప్రజలకు సిబ్బంది సమయ పాటించి చికిత్సల కోసం వచ్చే వారికి మంచి సేవలు అంధించాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ బిల్లులకు సంభంధించిన వివరాలు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్, డాక్టర్లు, సిబ్బంది, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం : ఎమ్మెల్యే శ్రీదేవి



**వెల్దుర్తి,డిసెంబర్ 12,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న)ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ప్రజలకు పిలుపునిచ్చారు.వెల్దుర్తి సచివాలయం-1 పరిధిలో మంగళవారం మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పండుగలా జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెల్దుర్తికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీదేవికి బొమ్మనరవిరెడ్డి,బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మన పెద్దిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,ఎంపిటిసి సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.ముందుగా అధికారిక కార్యక్రమంలో భాగంగా ఆమె వారితో కలిసి సచివాలయం-1లో సంక్షేమపథకాల బోర్డు ఆవిష్కరించారు.అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వైఎస్సార్‌సీపీ జెండాను ఎమ్మెల్యే శ్రీదేవి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లబ్దిదారుల గడప గడపకు ఆమె తిరుగుతూ గత చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో మీకు రాని సంక్షేమ పథకాలు,నేడు జగనన్న ప్రభుత్వంలో మీ ఇంటికి వస్తున్నాయని వివరించారు.నాడు రాని అమ్మఒడి,వైఎస్సార్ రైతుభరోసా,చేదోడు,జగనన్న వసతీ దీవెన,విద్యాదీవెన తదితర పథకాలు నేడు వైకాపా ప్రభుత్వంలో అందిస్తున్నామన్నారు.ఈ పథకాలతో అన్ని వర్గాలకు మేలు చేకూరుతుందన్నారు.ఎన్నికల వేళ నాడు జగనన్న పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నాడన్నారు.ప్రతిపక్షాలు మీకు మాయమాటలు చెప్పేందుకు మరల మీ ముందుకు వస్తారని వారి మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దన్నారు.చెప్పినవి,చెప్పనివి ఎన్నో సంక్షేమ పథకాలు మనకు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు.రాబోవు ఎన్నికల్లో జగనన్న నాయకత్వంలో నన్ను మీ ఎమ్మెల్యేగా,జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా మనకు ఉండాలని ఆశీర వ్రదించాలని ఆమె ప్రజలను,లబ్దిదారులను కోరారు.ఇందుకు లబ్దిదారులు స్పందించి ఎమ్మెల్యే శ్రీదేవితో మాట్లాడుతూ తమకు గత ప్రభుత్వంలో రాని సంక్షేమపథకాలు నేడు అందుతున్నాయని మిమ్మల్ని మా ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మన పెద్దిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,నాయకులు రఘురెడ్డి, గట్టు ఆరిఫ్,శివారెడ్డి,ఎంపిటిసి సభ్యులు పెద్దన్న,రాజు,వైకాపా నాయకులు కోదండ,అనకల రమేష్,నాగిరెడ్డి,రత్నాపల్లి భాస్కర్‌రెడ్డి,దేవరాజు,డేవిడ్, హాఫీజ్,సచివాలయం కన్వీనర్లు,గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేకులను సాగనంపాలి

### -మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గపూర్



**కర్నూలు మున్సిపల్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రైతు సమస్యల పరిష్కారం కోసం రాతపూర్వక హామిలిచ్చి కూడ పరిష్కరించని రైతు వ్యతిరేకులు పాలకులుగా ఉన్నారని వారిని సాగనంపి సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని కాపాడాలని ఏఐకేఎస్ ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని కొత్తబస్టాండ్ వద్ద ఉన్న కార్మిక కర్షక భవన్లో అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ విలేఖరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కే ప్రభాకర్‌రెడ్డి, చీఫ్ ప్యాట్రన్ ఆర్జా రామకృష్ణ, సహాయ కార్యదర్శి ఏ రాజశేఖర్, ట్రెజరర్ జి రామకష్ణలు పాల్గొన్నారు. ఈసందర ్భంగా మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ అఖిలభారత కిసాన్ సభ జాతీయ సమావేశాలు కరువు జిల్లాగా ఉన్న కర్నూలులో జరపడం చాల గొప్పవిషయమన్నారు. ఇక్కడ ఒకసారి పంట బాగపండితే రెండుసార్లు పంట ఎండుతుందన్నారు. అలాంటి చోట సమావేశాలు నిర్వహించడం దేశానికే సమస్యలు చాటిచెప్పడం అన్నారు. సంవత ్సరం పాటు ఢిల్లీలో జరిగిన రైతుల అందోళన దేశ చరిత్రలో ఒక మైలురాయి అన్నారు. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన హనన్ మొల్ల వస్తున్నారన్నారు. చీఫ్ ప్యాట్రన్ ఆర్జా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత ్సరం కర్నూలు జిల్లా కరువు జిల్లాగానే ఉంటుందన్నారు. అనేకచోట్ల రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని అలాంటి రైతుల కోసం ఏఐకేఎస్ అనేక పోరాటాలు చేస్తుందన్నారు. ఆహ్వానసంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం కోరుతూ ఇప్పటికే రెండు రాష్ట్రస్థాయి సదస్సులు నిర్వహించామన్నారు.

## మహానంది క్షేత్రంలో వైభవంగా లక్ష్యకుంకుమార్చన





**మహానంది, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో కార్తీకమాసం చివరి రోజు శ్రీకామేశ్వరీదేవి అమ్మవారికి లోకసౌభాగ్యం కోసం శంఖాభిషేకం, లక్ష్యకుంకుమార్చన, చండీహోమం, మూలమంత్రహోమం, పూర్ణాహుతి అత్యంత వైభవంగా నిర వ్హించారు. ఆలయంలోని కామేశ్వరీ అమ్మవారికి ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి అధ్వర్యంలో కుంకుమార్చన నిర్వహించారు. వేదపండితులు రవిశంకర్ అవధాని అధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అందరు సహకరించండి మరింత అభివృద్ధిని చేసుకుందాం

### - మంత్రి బుగ్గన





**బేతంచెర్ల,డిసెంబర్12,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని రూ.50కోట్లతో అభివృద్ధి చేయడం జరుగుతుందని అందులో భాగంగా రంగాపురంలో నిర్మించే రూ.2.75కోట్ల రాతి ముఖద్వార నిర్మాణానికి సహకరించాలని ప్రజలను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కోరారు.మంగళవారం రంగాపురంలోని ముఖద్వార నిర్మాణం జరిగే స్థలాన్ని మంత్రి పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్నటువంటి చిరువ్యాపారుల దుకాణాలు,హోటళ్లు నిర్వాహకులతో మంత్రి మాట్లాడారు.ముఖద్వారం తోపాటు జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుందని వీటి నిర్మాణానికి అందరు సహకరించడం వల్ల నష్టపోవడం కంటే కూడా లాభపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వారికి మంత్రి వివరించారు.ఎవరు ఉపాధికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్మాణాలు జరుగుతాయని ప్రస్తుతం జాతీయ రహదారి నిర్మాణానికి ముఖద్వార నిర్మాణానికి అందరు సహకరిస్తే మరింత వేగంగా అభివృద్ధి జరుగుతుందన్న విషయం గమనించాలని ఆయన కోరారు.అభివృద్ధి వల్ల అందరికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయన్నారు.ఆయనతోపాటు మద్దిలేటిస్వామి ఆలయ ఈవో పాండురంగారెడ్డి,నాయకులు,ధర్మకర్తలు,అధికారులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు మృతిచెందిన వారి కుటుంబాలకు చెక్కుల పంపిణి



**వెలుగోడు,డిసెంబర్ 12,ప్రభాతవార్త:** మండలంలోని అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన కురువ శ్రీనువాసులు గత మూడు ఏళ్ళ క్రితం తన పొలంలోని బోరుబావి దగ్గర నీళ్ళు కట్టుకునే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అప్పట్లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చొరవతీసుకొని వారి కుటుంబానికి ఆదుకోవాలని సూచించారు. దీంతో మంజూరు అయిన రూ.5లక్షల చెక్కును మృతుని భార్య లక్ష్మిదేవికి, అలాగే వేల్పనూరు గ్రామానికి చెందిన మత్స్యకారులు శీలం అంకన్న, భార్య శీలం జయలక్ష్మిలు గత ఏడాది వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో చేపలు పట్టేందుకు వెళ్ళి ప్రమావశాత్తు పుట్టి మునిగి మరణించారు.ఎం.పి.పి. లాలం రమేష్ దాతల సహకారంతో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చేతుల మీదుగా లక్ష 16వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే రేగడగూడూరు గ్రామంలో సి.యస్.ఐ. చర్చి నిర్మాణ కోసం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తన సొంత నిధులు రూ.50వేలు నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. తమను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే శిల్పాకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుళ ప్రయోజన భవనాలను వేగంగా నిర్మించండి - కలెక్టర్ డా.జి.సృజన

### జిల్లా స్థాయి కో-ఆపరేటివ్ మానిటరింగ్ కమిటీ సమావేశం



**కర్నూలు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** బహుళ ప్రయోజనాల నిర్మాణాల భవనాలు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి కో-ఆపరేటివ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన 102 బహుళ ప్రయోజనాల భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అయితే ఇప్పటి వరకు కేవలం 35 మాత్రమే పూర్తి చేశారన్నారు. 18వ తేది నాటికి మరో 35 బహుళ ప్రయోజనాల భవన నిర్మాణాలను పూర్తి కావాలన్నారు. 25వ తేది నాటికి బేస్మెంట్ స్థాయిలో ఉన్న మిగిత గోదాములు పూర్తి చేసి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ డిఈ ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా పూర్తి అయిన బహుళ ప్రయోజనాల భవన నిర్మాణాలను సొసైటీ వారికి అందజేసిన తరువాత రైతులు పండించిన పంట నిల్వలను నిల్వ చేసుకోవడంతో పాటు వ్యవసాయ అనుబంధ శాఖలైన వ్యవసాయ, మత్స్యశాఖ, హార్టికల్చర్, సివిల్ సప్లైస్ వారికి సాధారణ రుసుముతో అద్దెకు ఇచ్చే అవకాశం ఉంటుందని డిసిఓ జిల్లా కలెక్టర్ కు వివరించారు.సిసిఆర్సి కార్డుల ద్వారా కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డిసిఓను ఆదేశించగా ఇప్పటి వరకు పసుపల సొసైటీ నుండి 34 మంది కౌలు రైతులకు 15 లక్షలు, ఉల్చాల సొసైటీ నుండి 30 మందికి కౌలు రైతులకు 12 లక్షల ఋణాలు మంజూరు చేశామని డిసిఓ జాయింట్ కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో డిసిఓ రామాంజనేయులు, కెడిసిసి బ్యాంకు సిఈఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఇంజనీర్లు, ఓర్వకల్లు,పసుపల,ఉల్చాల సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాధనంతో కౌన్సిలర్ల విలాసాలు..?



**నంద్యాల, డిసెంబరు 12, ప్రభాతవార్త:** నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో ప్రజాప్రతినిధుల వింత పోకడ. ప్రజాధనంతో అత్యంత విలాసవంతమైన బస్సులలో పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు కేరళకు టూర్ వెళ్లారు ఇది ఏమీ అని అడిగిన మీడియా ప్రతినిధులకు మున్సిపల్‌కమిషనర్ ఇంకా బిల్లులకు సంబంధించిన ఆర్డర్ రాలేదు కదా అప్పుడే ఎందుకు తొందర పడుతారు మీరు అని బుకాయించడం గమనార్హం. అయితే కమిషనర్ చెప్పిన మూడురోజులకే రెండు విలాసవంతమైన బస్సులలో కేరళ ట్రిప్పుకు వెళ్లిపోయారు మన కౌన్సిలర్లు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేరళలో ఎలా చేస్తున్నారనే అంశం మీద మన కౌన్సిలర్లకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతో పంపినట్లు తెలుస్తోంది. అయితే గతంలో బీహార్, తమిళనాడు రాష్ట్రాల నుండి మన నంద్యాల డంప్ యార్డుకు వచ్చి పోయారు. మన డంప్‌యార్డులో గత రెండు సంవత్సరాలుగా లెగసీ వేస్ట్ మేనేజ్‌మెంట్ చేస్తున్నా కనీసం 10శాతం పనులు చేయించాలని ఘనులు రూ.15లక్షలతో ఇలా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం పట్ల పలు విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. కేవలం పదిమంది అధికారుల బృందం మాత్రం వచ్చి మన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరిశీలించి పోయారే గాని మన దగ్గర ఉన్న కౌన్సిలర్లు అందరూ కేరళ టూర్ వెళ్లడం మాత్రం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజాధనాన్ని ఇలా వ్యర్థం చేయడం ఏంటని పలువురు విమర్శిస్తు న్నారు. వార్డులలో ఎన్నో సమస్యలు చెత్తలా పేరుకుపోయినా వాటి గురించి ఆలోచించి పరిష్కరించే దిశలో మన కౌన్సిలర్లు లేరు అన్న చర్చ కూడా ప్రజల్లో జరుగుతుంది. మరీ ముఖ్యంగా వార్డుల్లో కుక్కలు, కోతులు, పందుల బెడద అధికంగా ఉంటుంది. ఇవన్నీ కేవలం సర్వసభ్య సమావేశాల్లో చర్చకు మాత్రం పరిమితం చేసి ఇష్టానుసారంగా వ్యవహరించడం చర్చనీయాంశం.

## సీఐ విక్రమసింహా బదిలీ....



**ఆదోనిటౌన్, డిసెంబర్12, ప్రభాతవార్త;** అవినీతి, అక్రమాలను పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేసేందుకు సీఐ విక్రమసింహా ఎనలేని కృషి చేశారు. పనిచేసింది కేవలం 19 నెలలు మాత్రమే. ఆయన పనిచేసిన చోట ప్రజల మెప్పు పొందుతారు. ఆయన ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమసింహా. ప్రస్తుతం ఆయన కడప జిల్లా బద్వేల్‌కు బదిలీ అయ్యారు. సీఐ విక్రమసింహా 2022 మే 2వ తేదీన ఆదోని వన్‌టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్నో పెండింగ్ కేసులను, కొత్త కేసులను తనదైన శైలిలో పరిష్కరించి, సొమ్మును, బంగారాన్ని రికవరీ చేశారు. క్రికెట్ బెట్టింగ్‌కు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేశారు. ఎన్నో క్రైమ్ కేసులను చేధించారు. ఇప్పటివరకు ఆయన రూ.2 కోట్లకు పైగా క్రికెట్ బెట్టింగ్, రాబరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు అందజేశారు. పనిచేసిన ప్రతిచోట నిజాయితీ, నిక్కచ్చిగా పనిచేయడం విక్రమసింహాకే చెల్లింది. జిల్లా ఉన్నతాధికారులు, ప్రజల ప్రశంసలు పొందారు. ఆయన బదిలీ బాధాకరమని పలువురు పట్టణ ప్రజలు వాపోతున్నారు.

## అందరి సహకారంతో స్పెషల్ క్యాంపెయిన్ విజయవంతం

### :- ఎన్నికల అధికారి,సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్



**ఆదోని రూరల్,డిసెంబరు 12,ప్రభాతవార్త:** అందరి సహకారంతోనే స్పెషల్ సమ్మర్ రివిజన్-2024 స్పెషల్ క్యాంపెయిన్ విజయవంతమైందని ఎన్నికల అధికారి,సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ అన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 256పోలింగ్ బూత్ కేంద్రాలున్నాయని వీటిలో పాత టిజిఎల్ పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని టిజిఎల్ పాలిటెక్నిక్ కళాశాలకు బదిలీ చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఏదైనా సందేహాలుంటే తెలియ చెప్పాలన్నారు. ఇప్పటివరకు ఆదోని నియోజకవర్గంలో ఫారం-6(నూతన ఓటర్స్) 21,188 దరఖాస్తులు రాగా 15,592 డిస్పోజల్ (పూర్తి),పెండింగ్‌లో 5,596 ఉన్నాయని,ఫారం-7 14,029 ఉండగా 12,280 డిస్పోజల్ కాగా 1,749 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఫారం-8లో పేరు,మార్పులు,చేర్పులు,చిరునామా, లింగం, పోర్టల్‌కు సంబంధించిన సవరణల గుర్చి ఇప్పటివరకు 14,120 దరఖాస్తులు రాగా 12,340 డిస్పోజల్ కాగా 1,780 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫారం-6,7,8కు సంబంధించిన వాటిని డిసెంబరు 25లోపు పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ వెంకటలక్ష్మి, సీనియర్ సహాయకులు కాశీం,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

## పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి



**కర్నూలు రూరల్,డిసెంబరు 12,ప్రభాతవార్త :** పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని బిజెపి కోడుమూరు నియోజకవర్గ కన్వీనర్ మీసాల ప్రేమ్‌కుమార్ అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సూచన మేరకు జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ ఆదేశాల మేరకు మంగళవారం కోడుమూరు నియోజకవర్గ కన్వీనర్ మీసాల ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి కరెంటు ఆఫీస్ వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబిసి మోర్చ జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి విచ్చేశారు. అనంతరం మీసాల ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రతిపక్ష నాయకుడిగా జిల్లాకు వచ్చిన సందర్భంలో ప్రజలకు మాట ఇవ్వడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు కరెంటు బిల్లులు పెంచుతూ ప్రజల కష్టాన్ని దోచుకుంటున్నాడని విమర్శిస్తూ తాను అధికారం లోకి రాగానే ప్రజల మీద ఏమాత్రం భారం లేకుండ కరెంటు బిల్లులు తగ్గిస్తామని మాటిచ్చా రని అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత తగ్గించకపోక దశలవారిగా కరెంటు చార్జీలు పెంచుతూనే ఉన్నాడన్నారు. వైసిపి నాయకులు మా జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పడు..మడమ తిప్పడు..అని ఎంతో గొప్పలు చెబుతుంటారని మరి కరెంటు బిల్లులు పెంచుతూ మాట తప్పా దన్నారు. కావున రాష్ట్ర ప్రజలు వారిని వారి ప్రభు త్వాన్ని ఇంటికి పంపించే రోజు చాలా దగ్గరలోనే ఉందన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే రైతులకు నాణ్యమైన 24గంటల ఉచిత కరెంటు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గీతామాధురి, నా యకులు గోపాల్, మురళీ, మాలతి,కోడుమూరు నియోజకవర్గ మాజీ కన్వీనర్ సద్దల మధు కిషోర్, జిల్లా కార్య వర్గ సభ్యులు సాల్వాడి సురేంద్ర, సీనియర్ నా యకులు గోరంట్ల,కోడుమూరు మండల అధ్యక్షు లు ఆచారి,గూడూరు మండల అధ్యక్షులు బట్టు రాజశేఖర్,సి బెళగల్ మండల అధ్యక్షులు చిన్న దేవన్న,అధ్యక్షుడు ఈరన్న, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎదల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వ పథకాలు

### -కేంద్ర ప్రభుత్వ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వ గారడీ

### -వికాస్ భారత్ సంకల్పయాత్రలో స్టేట్ బిజెపి ఈసి సభ్యులు నగరూరు రాఘవేంద్రకుమార్



**కర్నూలు విద్య, డిసెంబరు 12, ప్రభాతవార్త:** దేశంలోని బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోఢీ ప్రభుత్వం పలు పథకాలను తీసుకువచ్చింది. వికాస్ భారత్ సంకల్పయాత్రలో స్టేట్ బిజెపి ఈసి సభ్యులు నగరూరు రాఘవేంద్రకుమార్ తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఇస్తున నిధులు ఇతర వనరులు పంపిణిలో రాష్ట్ర ప్రభుత్వం గారడీ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులకు, పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం రంగు ముఖ్యమంత్రి జగన్ ఫోటోలను పొందుపరుస్తుందని తెలిపారు. దీంతో ప్రధానమంత్రి మోఢీ వికాస్ భారత్ సంకల్పయాత్రతో చేస్తున్న ప్రజాసేవ పేద ప్రజలకు తెలియడం లేదని వారు వివరించారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలను, పథకాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు జరుగుతున్న వికాస్‌భారత్ సంకల్పయాత్రలో భాగంగా మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వెల్దుర్తి మండలం నరసాపురంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఈసదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం లబ్దిదారులకు అయుస్మాన్ భారత్ కార్డులను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు యాదవ్, షెక్షావలి, వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ సర ్పంచ్ మరియు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.